క్లుప్తంగా

అమ్మవారిని దర్శించుకున్న నాగసాధువులు

మందమర్రిరూరల్: మందమర్రి పట్టణం లోని కేకే–1 ఏరియా పాత సీఎస్పీ వద్ద గల దుర్గాభవాని అమ్మవారి టెంపుల్‌కు బుధ వారం రాత్రి సమయంలో తొమ్మిది మంది నాగసాధువులు వచ్చి అక్కడే బస చేశారు. గురువారం ఉదయం టెంపుల్ అర్చకులు నర్సింగ్ భవాని నిర్వహించిన ప్రత్యేకపూ జలో పాల్గొని అమ్మవారి హారతి, తీర్థప్రసా దాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాగ సాధువులు మాట్లాడుతూ.. ఉజ్జయినీ నుం చి రామేశ్వరం వెళ్తున్నట్లు తెలిపారు.

బీజేపీ ఆధ్వర్యంలో మోటార్‌సైకిల్ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

రామకృష్ణాపూర్: బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గురువారం ఆ పార్టీ నాయకులు పట్టణంలో మోటార్‌సైకిల్ ర్యాలీ చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు అబద్ధపు హామీలిచ్చి వెన్నుపోటు పొడిచిందని, ఏడాది పాలనలో వారు ప్రజలకు చేసిందే మి లేదని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు 66వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసంచేసిందన్నారు. కార్యక్ర మంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఆరుముళ్ల పోషం, పట్టణ అధ్యక్షుడు వేముల అశోక్, ర మేష్, బంగారు వేణుగోపాల్, ఠాగూర్ ధన్ సింగ్, దీక్షితులు, మాసు సత్యనారాయణ, వైద్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

పాతమంచిర్యాల: మున్సిపల్ ఆటో ట్రాలీ ల్లో నుంచి దొంగతనంగా పెట్రోల్ తీసిన వ్యక్తులపై, వారికి సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కాంట్రాక్టు కార్మిక సంఘం గౌరవ అధ్య క్షుడు సుదమళ్ల హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్‌ను కలిసి గురువారం వినతిపత్రం సమర్పించారు.

కాంగ్రెస్ నాయకుల రాస్తారోకో



రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు

లక్సెట్టిపేట: 'మోదీ మోసం–దేశం ఆగం' అనే నినాదంతో మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం స్థానిక అంబే ద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహిం చారు. అధిక సంఖ్యలో నాయకులు హాజరు కావడంతో గంట వరకు ట్రాఫిక్ అంత రాయం కలిగింది. కార్యక్రమంలో జీసీసీ చైర్మన్ కొట్నాక తిరుపతి, నాయకులు రమే ష్, ఎండీ ఆరిఫ్, త్రిమూర్తి, నాగభూషణం, శ్రీనివాస్, పూర్ణచందర్‌రావు పాల్గొన్నారు.

'ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి'

శ్రీరాంపూర్: సుప్రీంకోర్టు తీర్పునకు అను గుణంగా ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం వెం టనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ల మహేష్ మల్లేష్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ భవన్ లో కార్యకర్తలతో మాట్లాడారు. ఎస్సీ వర్గీక రణ సామాజిక న్యాయమని భారత అత్యు న్నత న్యాయస్థానం తీర్పిచ్చిందన్నారు. కానీ మంత్రి పదవి కోసం ఆశపడ్డ జిల్లాకు చెందిన ఇద్దరు అన్నదమ్ములు మాల మాదిగల మధ్య విద్వేషాలను రెచ్చగొడు తూ వర్గీకరణను అడ్డుకుంటున్నారన్నారు. వర్గీకరణ జరిగేంత వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. వర్గీకరణ కోసం మం దకృష్ణ మాదిగ చాలా ఏళ్లుగా పోరాటం చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బానయ్యమా దిగ, శంకర్ వర్మ మాదిగ, స్వామి, అంజ య్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

6, 8 తేదీల్లో పత్తి కొనుగోళ్లు బంద్

బెల్లంపల్లి: బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో ఈనెల 6, 8 తేదీల్లో పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎస్.భాస్కర్ గురువారం ఒక ఒక ప్రకటనలో తెలిపారు. తాండూర్ మండలంలోని రేపల్లెవాడ శివారులో ఉన్న మహేశ్వరి, శ్రీ రామ జిన్నిం గ్ మిల్లుల్లో పత్తి నిల్వలు ఎక్కువ కావడం తో తాత్కాలికంగా కొనుగోళ్లు నిలిపి వేయా లని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నెల 9 నుంచి కొనుగోళ్లు యథావిధిగా ప్రారంభమవుతాయని, రైతులు సహకరిం చాలని ఆయన కోరారు.

నిర్వహణ లేక నిరుపయోగం..!



అంబేద్కర్ చౌరస్తా సమీపంలో నిరుపయోగంగా పబ్లిక్ టాయిలెట్

- లక్సెట్టిపేటలో పబ్లిక్ టాయిలెట్లు వాడకపోవడంతో శిథిలం
- వారానికొక్కసారే శుభ్రం చేస్తున్న వైనం
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- ఇబ్బంది పడుతున్న ప్రజలు, వ్యాపారులు

లక్సెట్టిపేట: మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో లక్ష లు వెచ్చించి నిర్మించిన టాయిలెట్లు నిరుపయోగం గా మారుతున్నాయి. నిర్వహణను గాలికొదిలేయ డంతో శిథిలావస్థకు చేరుతున్నాయి. అత్యవసర పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. అధికారులకు పట్టణవాసు లు, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధు లు పలుమార్లు విన్నవించినప్పటికీ పట్టించు కోవడం లేదని ఆరోపిస్తున్నారు.



గాంధీచౌక్‌లో నిరుపయోగంగా పబ్లిక్ టాయిలెట్

ప్రజాధనం వృథా..

మున్సిపాలిటీ పరిధిలో గాంధీచౌక్ వద్ద ప్రజల సౌక ర్యార్థం అధికారులు సీడీపీ నిధులు రూ.ఐదు లక్షల తో 2017సంవత్సరంలో రెండు పబ్లిక్ టాయిలెట్లు నిర్మించారు. కొద్ది రోజుల పాటు కొనసాగినా నిర్వ హణ సిబ్బంది, స్కావెంజర్ లేకపోవడంతో మరు గున పడింది. ప్రస్తుతం మున్సిపల్ అధికారులు వారానికి ఒకరోజు శుభ్రం చేయిస్తున్నారు. అంబే ద్కర్ చౌక్ వద్ద 2020సంవత్సరంలో శ్రీ మణికంఠ సోషల్ సర్వీసెస్ సొసైటీ కరీంనగర్ ఆధ్వర్యంలో సులభ్ కాంప్లెక్స్ నిర్మించి మున్సిపల్ అధికారులకు అప్పగించారు. అప్పటి నుంచి మున్సిపల్ అధికారు లు కొద్దిరోజులు మెయింటెనెన్స్ చేసి, తర్వాత పట్టిం చుకోకపోవడంతో ప్రస్తుతం నిరుపయోగంగా ఉం ది. ప్రతి గురువారం అంబేద్కర్ చౌక్ వద్ద వారసం త నిర్వహిస్తుండగా, చాలా మంది ప్రజలు, వ్యాపా రస్తులు వస్తుంటారు. వారికి అత్యవసర సమయం లో ఎటు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. సంత నిర్వహ ణకు వ్యాపారస్తుల నుంచి డబ్బులు వసూలు చేస్తు న్నప్పటికీ, కనీస సౌకర్యాలు కల్పించడం లేదని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికై నా సంబంధిత అధికారులు పట్టించుకొని పబ్లిక్ టాయిలెట్లు ఉపయోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

ప్రజలకు ఉపయోగపడటం లేదు..



ప్రజల సౌకర్యం కోసం పబ్లిక్ టాయిలెట్లు నిర్మించినప్పటికీ నిర్వ హణ లేకపోవడంతో మరుగున పడిపోతు న్నాయి. నిరుపయోగంగా మారి శిథిలావ స్థకు చేరుతున్నాయి. ప్రజలు, వ్యాపారస్తు లు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు పట్టించుకొని ఉపయోగంలోకి తీసుకు రావాలి. – మేదరి దేవవరం, సీపీఐ నాయకులు, లక్సెట్టిపేట

త్వరలో ఉపయోగంలోకి తెస్తాం..

మున్సిపాలిటీ పరిధిలో రెండు పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాం. స్కావెంజర్లు లేక పోవడంతో నిరుపయోగంగా ఉన్నాయి. గాంధీచౌక్ ప్రదేశంలో వారానికి ఒకరోజు మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేపిస్తు న్నాం. త్వరలోనే రెండు పబ్లిక్ టాయిలెట్ల ను ఉపయోగంలోకి తీసుకొస్తాం. – కల్లెడ రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్, లక్సెట్టిపేట

నేలలోని పోషకాలు కాపాడుకోవాలి

- ఘనంగా ప్రపంచ మృత్తిక(నేల) దినోత్సవం
- రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయాధికారులు

జైపూర్/కాసిపేట/వేమనపల్లి/మందమర్రిరూరల్/బెల్లంపల్లి/జన్నారం/మంచిర్యాలరూరల్(హాజీపూర్): నేలలో అంతర్లీనంగా ఉన్న పోష కాలను కాపాడుకోవాలని వ్యవసాయాధికారులు సూచించారు. ప్రపంచ మృత్తిక(నేల) దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా వ్యాప్తంగా వేడుకలు నిర్వహించారు. వ్యవసాయంపై రైతులకు అహగాహన కల్పించారు. నేల రక్షణలో భాగంగా గాలి, నీరు కాపాడుకుంటేనే భవిష్యత్ ఉంటుంద న్నారు. నేల యొక్క ప్రాముఖ్యత, సమీకృత పోషక యాజమాన్యం, మట్టి నమూనాల సేకరణపై రైతు లకు వివరించారు. నేల కలుషితం కాకుండా భవిష్యత్ తరాలకు సుస్థిరమైన, స్థిరమైన సజీవ వనరుగా అందించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో మంద మర్రిలో జిల్లా వ్యవసాయ అధికారిని కల్పన, చెన్నూర్ ఏడీఏ బానోత్ ప్రసాద్, మండల ఏవో కిర ణ్మయి, ఏఈవో తిరుపతి, బెల్లంపల్లి, తాండూర్ మండలాల వ్యవసాయ అధికారులు ప్రేమ్‌కుమా ర్, కె.సుష్మ, బెల్లంపల్లి మండల వ్యవసాయ విస్తర ణ అధికారి శ్రీనివాస్, తాండూర్ మండల వ్యవ సాయ విస్తరణ అధికారులు యు.శంకర్, వి.వి.ధన లక్ష్మి, ఎం.వెంకటేష్, హాజీపూర్‌లో ఎఫ్‌పీసీ గౌరవ అధ్యక్షుడు గోనె శ్యాంసుందర్‌రావు, ఎఫ్‌పీసీ డైరె క్టర్లు పూస్కూరి శ్రీనివాసరావు, బొడ్డు శంకర్, మం డల వ్యవసాయాధికారి కృష్ణ, ఏఈఓలు కొము రయ్య, మౌనిక, ప్రసన్న, వేమనపల్లిలో ఏఓ వీరన్న, ఏఈఓ రుక్సార్ సుల్తానా, భీమారంలో మండల వ్యవసాయశాఖ అధికారి సుధాకర్, కాసి పేట మండల వ్యవసాయాధికారి చల్లా ప్రభాకర్ , జన్నారం ఏఈవో త్రిసంధ్య, రైతులు పాల్గొన్నారు.



భూసార పరీక్ష ప్రాముఖ్యత వివరిస్తున్న డీఏవో

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

బెల్లంపల్లి(తాండూర్)/లక్సెట్టిపేట/కాసిపేట: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని గురువారం కాసిపేట ప్రాథమిక పాఠశాలలో, లక్సెట్టిపేట భవిత కేంద్రంలో, తాండూర్ మండల విద్యావన రుల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థు లకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పలు చోట్ల కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కాసిపేటలో మండల విద్యాధికారి వెంకటేశ్వరస్వామి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సాంబమూర్తి, జిల్లా విద్యా ధికారి కార్యాలయం సెక్టోరియల్ అధికారి చౌదరి, సత్యనారాయణమూర్తి, ప్రాథమిక పాఠశాల ఉపా ధ్యాయురాలు ఉషా, ఐఈఆర్‌పీ శ్రీలత, సీసీవో రాంబాబు, ఫిజియో థెరపిస్టు డాక్టర్ కుమారస్వా మి, లక్సెట్టిపేట మండల విద్యాధికారి హెలెన్ డారతీ, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు శైలజ, శ్రీనివాస్, నిర్వాహకులు శంకర్, రమేష్, తాండూర్ మండల విద్యాధికారి మల్లేశం, జిల్లా సెక్టోరల్ అధికారి కె.చౌదరి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సతీష్, దామోదర్ రెడ్డి, ఫిజియో థెరఫిస్ట్ వెంకటేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేయిస్తున్న అధికారులు

వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన

చెన్నూర్‌రూరల్: మండలంలోని శివలింగాపూర్ గ్రామంలో గురువారం అటవీశాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ రేంజ్ అధికారి ప్రభాకర్ ప్రజలకు అవ గాహన కల్పించారు. వన్యప్రాణులను వేటాడటం చట్టరీత్యా నేరమని, కరెంటు లైన్ వేయడం, ఉరు లు, ఉచ్చులు బిగించి వన్యప్రాణులను చంపడం చేస్తే వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కఠిన శిక్షలు విధించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సంపత్, బేస్ క్యాంపు వాచర్స్, స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామస్తు లు పాల్గొన్నారు.



శివలింగాపూర్‌లో అవగాహన కల్పిస్తున్న ప్రభాకర్

బాలికలు స్వీయరక్షణ పాటించాలి

దండేపల్లి: బాలికలు స్వీయ రక్షణ పాటిస్తూ జాగ్రత్త గా మెలగాలని వెల్గనూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి, మంచిర్యాల భరోసా సహా యక కేంద్రం సభ్యులు ప్రమీలా, పుష్పలత తెలిపా రు. గుడ్‌టచ్–బ్యాడ్ టచ్, పెద్దలతో ఎలా మెలగాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు, సమాజ పరిస్థి తులు గమనిస్తూ, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉం డి, భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలన్నారు.



బాలికలతో సహాయక కేంద్రం సభ్యులు

బొగ్గుబాయి వార్తలు

ఆవిర్భావ వేడుక ఘనంగా నిర్వహించుకుందాం



అధికారులతో మాట్లాడుతున్న జీఎం దేవేందర్

మందమర్రిరూరల్: ఈ నెల 23న సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని మందమర్రి ఏరియా లోని సింగరేణి హైస్కూల్ మైదానంలో ఘనం గా నిర్వహించుకుందామని ఏరియా జీఎం దేవేందర్ తెలిపారు. జీఎం ఆఫీస్ ఆవరణలో అధికారులతో గురువారం ఏర్పాటు చేసిన సమీ క్షా సమావేశంలో ఏర్పాట్లకు సంబంధించిన పనులను అధికారులకు వివరించారు. కార్మిక కుటుంబాలు వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వివి ధ డిపార్ట్‌మెంట్‌ల అధికారులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్‌లో జీఎం పర్సనల్ పర్యటన

శ్రీరాంపూర్: సింగరేణి కార్పొరేట్ జీఎం పర్సనల్ (ఐఆర్, పీఎం) కవితా నాయుడు శ్రీరాంపూర్‌లో పర్యటించారు. శ్రీరాంపూర్ ఓపెన్ కాస్టు గనిని గురువారం ఆమె సందర్శించారు. అనంతరం ఏరియా సూపర్‌బజార్‌ను సందర్శించారు. సరు కుల విక్రయాలు, సేవలను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం మొదటిసారి ఏరియాకు వచ్చిన సందర్భంగా ఆమెను జీఎం కార్యాలయం లో ఏరియా అధికారులు ఘనంగా సన్మానిం చారు. జీఎం ఎల్వీ సూర్యనారాయణ ఆమెను శాలువాతో మర్యాదపూర్వకంగా సత్కరించారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఉద్యోగులకు కావాల్సిన సదుపాయాలు, ఇతర ఉద్యోగ సమస్యలపై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో ఏరియా ఎస్‌ఓటు జీఎం సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, డీజీఎంలు అరవిందరావు, అజయ్ కుమార్, రాజగోపాల్, చిరంజీవులు, పర్సనల్ మేనేజర్ మూర్తి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ రాజేశ్వరరావు, సీనియర్ పీవో కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



కవితానాయుడును సన్మానిస్తున్న ఏరియా జీఎం ఎల్వీ సూర్యనారాయణ

గైర్హాజరు కార్మికులకు కౌన్సెలింగ్

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ 3, 3 గనిలో గైర్హాజరు కార్మికులకు అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించారు. గనిపై గురువారం జరిగిన కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ సీహెచ్ వెంకటేశ్వర్లు పాల్గొని సంవత్సరంలో 100మస్టర్ల కంటే తక్కువ మస్టర్లు చేసిన కార్మికులకు కుటుం బ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిం చారు. గైర్హాజరుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గైర్హాజరు కావద్దని, ఉద్యోగం కోల్పోవాల్సి వస్తుందన్నారు. ఇకనైనా డ్యూటీలకు సక్రమంగా హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో గని ఇన్‌చార్జి మేనేజర్ మహేందర్, సంక్షేమ అధికారి గౌస్‌పాషా, గుర్తింపు సంఘం ఏఐటీ యూసీ ఫిట్ సెక్రెటరీ మురళీచౌదరీ పాల్గొన్నారు.

'ప్రజాపాలన విజయోత్సవాలతో ప్రజాధనం వృథా'

బెల్లంపల్లి: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాల పేరుతో ప్రజా ధనాన్ని వృథా చేస్తోందని ఎంసీపీఐ(యూ) నాయకులు విమర్శించారు. బెల్లంపల్లి ఆర్డీవో హరి కృష్ణకు గురువారం వినతిపత్రం అందజేశారు. కా ర్యక్రమంలో ఎంసీపీఐ(యూ)జిల్లా కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, సహాయ కార్యదర్శి వెంకటేష్, నాయకులు రమేష్, సతీష్ పాల్గొన్నారు.



ఆర్డీవో హరికృష్ణకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

విద్యార్థులకు అవగాహన

చెన్నూర్‌రూరల్: మండలంలోని కిష్టంపేట గ్రామ సమీపంలోని అర్బన్ పార్కు(వన విహార్)లో గురు వారం అటవీశాఖ అధికారులు వాగ్దేవి పాఠశాల విద్యార్థులకు వనవిహార్ గురించి తెలియజేశారు. సీతాకోక చిలుకలు, పక్షులు, మొక్కల గురించి తెలియజేశారు. అకిరామియావాకి అడవి గురించి వివరించారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో శివకుమా ర్, సెక్షన్ అధికారి అంజయ్య, ఎఫ్‌బీవోలు జ్యోతి, సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అటవీశాఖ అధికారులు

యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

చెన్నూర్/జైపూర్/చెన్నూర్‌రూరల్/కాసిపేట: చెన్నూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. చెన్నూర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శులుగా జాడి రాజేందర్, ఆర్కల రమేష్, వైస్ ప్రెసిడెంట్‌లుగా ఎసలావత్ ప్రవీణ్‌నాయక్, బత్తుల సాయిప్రియాన్‌యాదవ్, మహిళ విభాగం యూత్ వైస్ ప్రెసిడెంట్‌గా నిక్కత్ ఆఫ్రిన్, కాసిపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షు డిగా కనుకుల రాకేష్‌లు గెలుపొందారు. ఆన్‌లైన్ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు సాధించి గెలుపొందిన యువజన నాయకులను జిల్లా అధ్యక్షురాలు కొక్కి రాల సురేఖప్రేమ్‌సాగర్ రావు అభినందించారు.

బ్యాగులు పంపిణీ

జైపూర్: మండలంలోని టేకుమట్ల ప్రభుత్వ ప్రాథ మికోన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ఇన్ఫోసిస్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో 100మం ది విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు.

'విద్యార్థులపై ప్రభుత్వం నిర్లక్ష్యం'

బెల్లంపల్లి(తాండూర్): ప్రభుత్వ గురుకులాల్లో చదు వుకుంటున్న విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికెల శ్రావణ్ విమర్శించారు. బీఆర్ ఎస్ పార్టీ చేపట్టిన గురుకుల బాటలో భాగంగా గురువారం తాండూర్ మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతిబా పూలే బాలుర గురుకుల విద్యా లయం సందర్శనకు బీఆర్‌ఎస్వీ శ్రేణులు రాగా, వారిని గురుకుల ప్రధాన ద్వారం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గేట్ వద్ద బైఠాయించి బీఆర్ ఎస్వీ శ్రేణులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో తాండూర్ మాజీ ఎంపీపీ ప్రణయ్, బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు చైతన్య, నాయకులు చింటు, శ్రీకాంత్, సారయ్య, మోహ, అరుణ్, సాయి, లతీఫ్, రాకేష్, జగన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్వీ శ్రేణులు

వరిలో పంట కోత ప్రయోగం

నెన్నెల: మండలంలోని కుశ్నపల్లిలో రాపల్లి బాల రాజు, సత్యనారాయణ అనే రైతులు సాగు చేసిన వరి పంటను గురువారం బెల్లంపల్లి డివిజన్ డిప్యూటీ ఎస్‌వో గురువయ్య, ఎంపీఎస్‌వో అశోక్, ఏఈవో రాంచందర్ పరిశీలించారు. పంట పొలం లో ఐదు మీటర్ల పొడవు, ఐదు మీటర్ల వెడల్పు విస్తీ ర్ణంలో పంట కోత ప్రయోగం చేశారు. తూకం వేయ గా, పంట కోత ద్వారా వచ్చిన ధాన్యం మొత్తం 13కేజీల దిగుబడి వచ్చింది. వరి పంట దిగుబడిని అంచనా వేసుకొని పంట సాగుకు జాగ్రత్తలు తీసు కొని అధిక దిగుబడి సాధించేలా రైతులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవోలు సుప్రజ, మౌనిక, రైతులు పాల్గొన్నారు.



ధాన్యాన్ని తూకం వేస్తున్న అధికారులు

రక్తదానానికి ముందుకు రావాలి

పాతమంచిర్యాల: రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలువాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యుడు కాసర్ల యాదగిరి అన్నారు. జిల్లా కేంద్రంలోని మహింద్రా ఫైనాన్స్ కార్యాలయంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. 15మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేశారు. వ్యాపార వాణిజ్య సంస్థలు, స్వచ్ఛంద సేవా సంస్థలు రక్తదాన శిబిరాలు నిర్వ హించి రక్తనిధికి రక్తం అందించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మహీంద్రా ఫైనాన్స్ బ్రాంచ్ మేనే జర్ తిరుపతి, సేల్స్ మేనేజర్లు వెంకటేష్, వేణు, రక్త నిధి కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వివరించాలి

భీమిని: రాబోయే స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలంద రూ సమన్వయంతో పనిచేసి విజయఢంకా మోగిం చాలని ప్రజాపాలన కో ఆర్డినేటర్ దుర్గం భాస్కర్ అన్నారు. జన్కాపూర్‌లో ప్రజాపాలన విజయోత్స వాల్లో భాగంగా గురువారం కన్నెపల్లి, భీమిని మం డలాల్లోని కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావే శంలో మాట్లాడారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను వివరించాలన్నారు. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీల అసత్య ఆరోపణలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

సంక్షిప్త వార్తలు

మహాసభలు విజయవంతం చేయండి

మంచిర్యాలఅర్బన్: బెల్లంపల్లి తాపీ సంఘం భవ నంలో ఈ నెల 8న నిర్వహించే టీఎస్‌యూటీఎఫ్ 5వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చక్ర పాణి, రాజావేణు తెలిపారు. మహాసభలకు ఉపా ధ్యాయులు, మేధావులు, అధికసంఖ్యలో హాజరు కావాలని కోరారు.

నెన్నెల: ఈ నెల 8న బెల్లంపల్లి పట్టణంలో నిర్వ హించే తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీ ఎస్ యూటీఎఫ్) జిల్లా ఐదో మహాసభను విజయ వంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్ర పాణి కోరారు. నెన్నెలలో గురువారం మాట్లాడారు. ఈ మహాసభకు రాష్ట్ర కార్యదర్శులు వెంకట్, శాంత కుమారితో పాటు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నెన్నెల మండల కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.

నియామకం

పాతమంచిర్యాల: జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా బెల్లంపల్లి పట్టణానికి చెందిన నస్పూరీ ఉమాకాంత్‌ను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఉదారీ చంద్రమోహన్ గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని తన కార్యాల యంలో గురువారం నియామకపత్రాన్ని ఉమాకాం త్‌కు అందజేశారు.

భూమిపూజ

బెల్లంపల్లి: మున్సిపాలిటీలోని 14, 27వార్డుల్లో సీసీ డ్రెయినేజీ, సీసీరోడ్ల నిర్మాణాలకు గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ జె.శ్వేత భూమిపూజ చేశారు. పనులు సత్వరంగా పూర్తి చేయాలని సూచించారు.

10 నుంచి గీతా నిలయంలో పూజలు

శ్రీరాంపూర్: కృష్ణాకాలనీలోని గీతా ప్రశాంతి నిల యంలో ఈ నెల 10నుంచి ప్రత్యేక పూజలు నిర్వహి స్తున్నట్లు శ్రీమద్భగవద్గీత సత్సంగం అధ్యక్షుడు దాసరి రాజేశం, కన్వీనర్ డీడీ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 10న సామూహిక కుం కుమ పూజలు, 11న 18హోమకుండాలచే గీతా హవన యజ్ఞం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పాఠశాలల సందర్శన

దండేపల్లి: మండలంలోని గూడెం, వెల్గనూర్ ప్రాథ మిక పాఠశాలలను మండల విద్యాధికారి చిన్నయ్య గురువారం సందర్శించారు. విద్యార్థుల ప్రతిభ సామర్థ్యాలను పరీక్షించడంతో పాటు, మధ్యాహ్న భోజన అమలు తీరును పరిశీలించారు. మెనూ అమలు చేయాలని సూచించారు.

మండలస్థాయి సీఎం కప్ పోటీలు

జన్నారం: ప్రజాపా లన వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 10, 11, 12తేదీల్లో మండ లస్థాయి సీఎం కప్ పోటీలు నిర్వహిస్తు న్నట్లు తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి, ఎంపీడీవో శశికళ, ఎం ఈవో విజయ్‌కుమార్ గురువారం ఒక ప్రక టనలో తెలిపారు.